నైపుణ్యంతోనే ఉపాధి అవకాశాలు

విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేసిన విజయ్ కుమార్

హిమాయత్‌నగర్, అక్టోబర్ 29: విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యం పెంచుకుంటే ఉపాధి అవకాశాలు సులభంగా లభిస్తాయని బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సాఫ్ట్, హార్డ్ స్కిల్స్‌పై శిక్షణతో పాటు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో చిన్న చిన్న పొరపాట్ల వల్ల యువత అధికశాతం ఉద్యోగాలకు ఎంపిక కాకుండా పోతున్నారని, అలాంటివారు తమ నైపుణ్యాలను పెంచుకునేందుకు ఇలాంటి శిక్షణలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు నాజియా, రవికుమార్, డాక్టర్ గోవింద్ , డాక్టర్ నాగరత్నమ్మ, డాక్టర్ భిక్షమయ్య, పండరీనాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉద్యమిస్తున్నా పట్టదా..

స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయకపోతే మంత్రులు, సీఎం ఇండ్లను ముట్టడిస్తాం

హిమాయత్‌నగర్ ఎస్ఎన్‌రెడ్డి భవన్ వద్ద ఏఐఎస్ఎఫ్ నిరసన దీక్ష

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్ వద్ద నిరసన దీక్ష చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నేతలు

హిమాయత్‌నగర్, అక్టోబర్ 29: రాష్ట్రంలోని విద్యార్థుల పట్ల ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపిస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌పథకాన్ని నిర్వీర్యం చేసి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఉద్యమిస్తున్నా ప్రభుత్వం మాత్రం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ రూ.8000కోట్ల నిధులను మంజూరు చేయాలని లేని పక్షంలో మంత్రులు, సీఎం ఇండ్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నేతలు ఇటిక్యాల రామకృష్ణ, రాఘురాం, గ్యార నరేశ్, గ్యార క్రాంతి, లెనిన్, వంశీవర్ధన్‌రెడ్డి, అన్వర్, అంజి, వెంకటేశ్, శరత్, శ్రావణ్, పార్వతి, శాంతికుమార్, ప్రేమ్‌కుమార్, రవితేజ, హరీశ్ , తదితరులు పాల్గొన్నారు.

'శంషాబాద్' అభివృద్ధికి 4.5కోట్ల ప్రతిపాదనలు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 29 : శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 4.50 కోట్ల ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. మంగవారం శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ఇప్పటికే శంషాబాద్ మున్సిపాలిటీ అభివృదికి భారీగా నిధులు కేటాయించడంతో 25 వార్డుల్లో సీసీరోడ్లు, తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణం చేశామని తెలిపారు. మరో రూ.4.50 కోట్లకు మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.2.50 కోట్లు, 15ఫ్రీంత్ ఫైనాన్స్ నుంచి రూ.42 కోట్లు కేటాయించాలని ఆమోదం తెలిపినట్లు వివరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్, కమిషనర్ సుమన్‌రావు, కౌన్సిలర్లు చెన్నం అశోక్, మేకల వెంకటేశ్, అజయ్, ఆయిల్‌కుమార్, జాంగీర్‌ఖాన్, భారతమ్మ, భాగ్యలక్ష్మి, లావణ్య, రేఖాగుప్తా, లక్ష్మీగౌడ్, ప్రవీణ్‌గౌడ్, రాచమల్ల గీత, విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

4 నుంచి సమగ్ర కుటుంబ సర్వే

జూబ్లీహిల్స్,అక్టోబర్ 29 : నగరంలో నవంబర్ 4 నుంచి జీహెచ్ఎంసీ అధికారులు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టనున్నారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు మంగళవారం యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో సిబ్బందికి తొలి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అంశంపై జీహెచ్ఎంసీ అధికారులకు ఇప్పటికే మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల విభాగంలో శిక్షణ పూర్తిచేశారు. ఇందులో భాగంగా అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబంలో పూర్తి వివరాలు సేకరించనున్నారు.

సర్వేలో తొలిసారి రాజకీయ అంశం..

ప్రభుత్వాలు చేపడుతున్న సర్వేలలో తొలిసారి రాజకీయ అంశం ప్రస్తావనకు రావడం చర్చనీయంశంగా మారింది. ఒక ప్రభుత్వ అధికారి, సిబ్బంది ఒక వ్యక్తిని లేదా ఒక కుటుంబంలో రాజకీయ అంశాల ప్రస్తావన చేపట్టడం ఎంతవరకు సాధ్యం అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటివరకు చేపట్టిన సర్వేలో రాజకీయ వివరాల సేకరణ అనేది చేపట్టడం జరగలేదు.



యోగా చేస్తున్న వారికి సర్టిఫికెట్లు అందజేసిన మాజీ మంత్రి సబితారెడ్డి

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 29 : యోగాతో పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా ఉంటారని మాజీ మంత్రి సబితారెడ్డి తెలిపారు. మంగళవారం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్ ఆధ్వర్యంలో కొంతకాలం నుంచి ప్రతీ రోజు యోగా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో పాల్గొన్న వారికి పతాంజలి యోగపీఠం నుంచి పలువురికి మంగళవారం మాజీ మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యోగాతో మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ రోజు కనీసం పది నిమిషాల పాటు యోగా చేయాలని సూచించారు. నర్కూడ గ్రామంలో ప్రతీ రోజు యోగాలో పాల్గొంటున్న వారితో పాటు మరింతమంది రాబోవు రోజుల్లో యోగా చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సతీశ్‌కు సూచించారు. కార్యక్రమంలో ఇబ్రహీం, నర్సింహచారి, జంగారావు, రాజేశ్, లింగం శ్రీశైలం, మహేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను సమర్థవంతంగా చేపట్టాలి

బండ్లగూడ,అక్టోబర్ 29: ప్రభుత్వ అదేశాల ప్రకారం ఇంటింటి సర్వేను సమర్థవంతంగా చేపట్టాలని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉపక మిషనర్ రవికుమార్ బిల్‌కలెక్టర్లు, ఇతర సిబ్బంది కి అదేశాలు జారీ చేశారు. మంగళవారం ఆయన రాజేంద్ర నగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బందితో వచ్చే నెల నుంచి చేపట్టే ఇంటిం టి సర్వేపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటి సర్వేపై వారికి పలు సూచనలు చేశారు.

144 సెక్షన్.. రేవంత్‌రెడ్డి వైఫల్యానికి నిదర్శనం

బండ్లగూడ బీఆర్ఎస్ అధ్యక్షుడు రాగరాజు

బండ్లగూడ,అక్టోబర్ 29: హైదరాబాద్ నగరంలో 144 సెక్షన్ పెట్టడం రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యమేనని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన.. తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ .. ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా నగరంలో శాంతి భద్రతలు కాపాడవలసిన రేవంత్‌రెడ్డి 144 సెక్షన్ పెట్టడం ఆయన ఆసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పోలీసులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రముఖ్యత ఇచ్చారని, రాష్ట్రంలో శాంతి భద్రతలలో పాటు రాష్ట్రాభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడువక ముందే ప్రజలు అనేక సమస్యలపై ఆందోళనలు, నిరసనలు చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో బెటాలియన్ పోలీసులకు జరుగుతున్న అ న్యాయాన్ని నిలదీస్తున్న బీఆర్ఎస్ నాయకుల నోరు మూసేందుకు 144 సెక్షన్‌ను అమలులోకి తీసుకువ చ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగుతున్నారని, అందులో కొంత మంది పోలీసులను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చకపోగా రాష్ట్రంలో హైడ్రా పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. సంవత్సరకాలంలోనే రాష్ట్రంలో అనేక దారుణాలు చోటు చేసుకున్నాయన్నారు. పాలన చేతగాకపోతే రేవంత్‌రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు.

ఆయుర్వేదంతో అన్ని సమస్యలు పరిష్కారం

మహేశ్వరం ప్రాజెక్టు సీడీపీవో శాంతిశ్రీ

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 29 : ఆయుర్వేదంతో అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో శాంతిశ్రీ తెలిపారు. మంగళవారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల ఇనామ్‌చేరి అంగాన్‌వాడీ కేంద్రంలో టీచర్లకు ఆయుర్వేదంపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శాంతి శ్రీ మాట్లాడుతూ.. ఆయుర్వేదంతో శాశ్వత సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు. మనిషిలో ఉన్న వివిధ రకాల జబ్బులకు ఆయుర్వేదంతో చేసే చికిత్సతో జీవితంలో మరోసారి సమస్య రాకుండా ఉంటుందన్నారు. శంషాబాద్ సఖి సెంటర్‌లో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సఖీ సెంటర్ ఇన్‌చార్జి జ్యోస్నా, డాక్టర్ ఉస్మాన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు అనురాధ, మంజుల, రజినీ, నిర్మల, కవిత, ప్రేమలత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, స్వీట్స్ పంపిణీ

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం బంజారాహిల్స్ రోడ్ నం .12లోని ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్‌తో పాటు స్వీట్స్ పంపిణీ చేశారు. స్కూల్‌లోని 300మంది నిరుపేద విద్యార్థులకు పండుగ ఆనందాన్ని పంచిపెట్టేందుకు నోట్‌బుక్స్, పెన్సిళ్లు, పెన్నులు అందించామని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– బంజారాహిల్స్,అక్టోబర్ 29

ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలి



నార్సింగి ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మణికొండ, అక్టోబర్ 29: మణికొండ మున్సిపాలిటీలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని ఆల్ కాలనీస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.అవినాష్ ఆధ్వర్యంలో మంగళవారం నార్సింగి ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై రాజేశ్‌గౌడ్‌లను కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణికొండ, పుప్పాలగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు అధికమవుతుందన్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఉద్యోగాలకు వెళ్లేవారు ఈ దారి గూండా ప్రయాణించాలంటే నరకయాతన పడుతున్నారన్నారు. గంటల తరబడి ట్రాఫిక్‌లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. సర్కిల్స్ వద్ద సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతోపాటు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, బాబురావు, కృష్ణకుమార్, వంశీ, మోహన్, ఈసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ రోగికి వీల్ చైర్ అందజేత

నిమ్స్‌లో ఓ డయాలసిస్ రోగికి ఆస్పత్రి ఉద్యోగి చేయూతనిచ్చారు. నల్గొండ జిల్లా నాంపల్లి గ్రామానికి చెందిన కమిశెట్టి చంద్రకళ గత తొమ్మిది సంవత్సరాలుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ నిమ్స్‌లో డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇటీవల ఆమెకు పక్షవాతం కూడా రావడంతో రెండు కాళ్లు పనిచేయకుండా పోయాయి. దీంతో ఆమె ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న నిమ్స్ పీఆర్‌వో వై.ఆశారాణి తన సొంత ఖర్చుతో వీల్ చైర్‌ను అందజేసి ఉదారతను చాటుకున్నారు.

– ఖైరతాబాద్, అక్టోబర్ 29

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

బంజారాహిల్స్, అక్టోబర్ 29: జూబ్లీహిల్స్‌లోని ఎంసీహెచ్ఆర్‌డీలో ఉన్న ఆయుష్ ఇంటిగ్రేటెడ్ వెల్‌నెస్ కేంద్రంలో మంగళవారం జాతీయ ఆయుర్వేద దినోత్సవంతో పాటు ధన్వంతరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంసీహెచ్ఆర్‌డీ డైరెక్టర్ జనరల్ శశాంక్ గోయల్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి ధన్వంతరి చిత్రపటానికి నివాళులర్పించారు. భారతీయ వైద్యంలో ధన్వంతరికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్‌నెస్ కేంద్రం వైద్యులు డా. విమల కుమారి, డా. భావన, డా. భవానీ, తదితరులు పాల్గొన్నారు.

సీవరేజ్ సమస్యలు పరిష్కరించాలి

బంజారాహిల్స్,అక్టోబర్ 29: వెంకటేశ్వరకాలనీ డివిజన్ పరిధిలోని బస్తీల్లో సీవరేజ్ సమస్యలతో పాటు మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు త్వరితగతిన పనులు చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి తట్టిఖానా సెక్షన్ జలమండలి మేనేజర్ రాంబాబును కోరారు. మంగళవారం మేనేజర్‌ను కలిసిన ఆమె.. శ్రీ వెంకటేశ్వనగర్, నందీనగర్ తదితర ప్రాంతాల్లో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పండుగ వేళ పేదలు, మధ్య తరగతి ప్రజలను సీవరేజ్ సమస్యలతో బాధపెట్టడం సరికాదని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 29: ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చునని రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజేందర్‌గౌడ్ అన్నారు. అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వరకు ఉన్న సర్వీస్ రోడ్డులో దిమ్మెలను పునరుద్ధరించారు. సర్వీస్ రోడ్డుపై దిమ్మెలను ఏర్పాటు చేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా , ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో కొంత మంది సర్వీస్ రోడ్డుపై ఉన్న దిమ్మెలను తొలగించి రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటుండంతో మళ్లీ దిమ్మెలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

తెలుగు ప్రాచీనతను కాపాడుకోవాలి

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

హిమాయత్‌నగర్,అక్టోబర్ 29: తెలుగు భాష చాలా ప్రాచీనమైనదని, దీని ప్రాచీనతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని హెచ్ సీయూ తెలుగు భాషా విభాగాధిపతి ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, భవన్స్ న్యూ సైన్స్ కాలేజీ చైర్మన్ డాక్టర్ జైకిషన్ అన్నారు. మంగళవారం నారాయణగూడలోని భవన్స్ న్యూ సైన్స్ కాలేజీలో భాషా దినోత్సవం జరిగింది. నేటి విద్యావిధానంలో ప్రాంతీయ భాషల ప్రాముఖ్యత తరిగిపోతుందని, మాతృభాషను గౌరవించడం అందరి బాధ్యత అని అన్నారు. తెలుగు భాషా గొప్పతనాన్ని గేయ, పద్య రూపం లో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కృష్ణారావు, కాలేజీలో సలహాదారుడు డాక్టర్ వై.అశోక్, ప్రతినిధులు డాక్టర్ హెచ్. కల్పన, సూర్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.

విద్య అనేది పదునైన వజ్రాయుధం..

నారాయణగూడలోని తాజ్‌మహాల్ హోటల్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జహంగీర్

హిమాయత్‌నగర్, అక్టోబర్ 29 : విద్య అనేది పదునైన వజ్రాయుధమని, ప్రతి విద్యార్థి ఆత్మ విశ్వాసం, పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ హెచ్ఓడీ ప్రొఫెసర్ వై.జహంగీర్, అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం నారాయణగూడలోని తాజ్ మహాల్‌హోటల్‌లో అవంతి పీజీ కాలేజీ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చుకుంటే ఏ రంగంలోనైనా అద్భుతమైన విజయాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చేసిన జానపద నృత్యాలు, ర్యాంప్ వాక్, ఫ్యాషన్‌షో, శాస్త్రీయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జి డాక్టర్ పి.మురళీధర్‌రెడ్డి, స్టూడెంట్ ట్రైబ్ సీఈవో చరణ్ లక్కరాజు, డైరెక్టర్ డాక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, ఎంబీఏ హెచ్ఓడీ డాక్టర్ రేణుక, కాలేజీ అడ్మిన్ మోహన్ పాల్గొన్నారు.

బాల్‌రెడ్డినగర్ బస్తీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బంజారాహిల్స్, అక్టోబర్ 29: జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని బండారు బాల్‌రెడ్డినగర్ బస్తీలో రూ.40లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ఈ పనులను పరిశీలించారు. బస్తీలో సుమారు ఏడాది కాలంగా రోడ్డు మొత్తం పాడయిపోవడంతో 5నెలల క్రితం జీహెచ్ఎంసీ నుంచి రూ.40లక్షలు మంజూరయ్యాయని, టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించకపోవడంతో ఆలస్యం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

జూబ్లీహిల్స్, అక్టోబర్ 29: అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని.. మన్నికతో చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మీనరసింహనగర్‌లో జీహెచ్ఎంసీ అధికారులు చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. పండుగల సందడి ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్ రవీందర్‌తోపాటు జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్, జీహెచ్ఎంసీ న్యాక్ ఏఈ వెంకటేశ్, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఫయీం, స్థానిక బస్తీ నాయకులు అంజత్, అక్రమ్, నజీద్, వసీం పాల్గొన్నారు.

లక్ష్మీదేవి పూజలు ..

నార్సింగిలోని ఇబ్రహీంబాగ్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం దీపావళి లక్ష్మీదేవి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో లక్ష్మీదేవి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో డివిజన్ డీఈ ఎం.రమేశ్‌చంద్ర, ఏడీఈ సైదులు, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ రాజు, ఉద్యోగ సంఘం నేతలు ఎం.భాస్కర్‌రెడ్డి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పరబ్రహ్మమూర్తి , తదితరులు పాల్గొన్నారు.

– మణికొండ, అక్టోబర్ 29

ట్రాఫిక్ పోలీసులపై యువకుడి వీరంగం

బూతులు మాట్లాడుతూ దౌర్జన్యం

కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, అక్టోబర్ 29: హెల్మెట్ ధరించకపోవడంతో పాటు నంబర్ ప్లేట్ సరిగ్గా లేకపోవడంతో తనను ఆపిన ట్రాఫిక్ పోలీసులను తీవ్ర పదజాలంతో దూషించి, విధులకు ఆటంకం కలిగించిన యువకుడిపై జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 36 నుంచి జూబ్లీహిల్స్ క్లబ్‌కు వెళ్లేదారిలో జూబ్లీహిల్స్ ట్రాఫిక్ ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం మధ్యాహ్నం వాహన తనిఖీ లు చేపట్టారు. రాంగ్‌రూట్ డ్రైవింగ్‌తో పాటు హెల్మెట్లు లేని వారిని, పెండింగ్ చలానాలను పరిశీలించేందుకు వాహనాలు ఆపుతున్నారు. అదే సమయంలో మంగలి శ్రీనివాస్ బైక్‌పై అక్కడకు వచ్చాడు. పోలీసులు బైక్‌ను ఆపి తనిఖీ చేయగా.. బైక్‌పై 8 చలానాలు పెండింగ్‌లో ఉండటంతో పాటు హెల్మెట్ లేకపోవడం, ఆర్‌సీ, పొల్యూషన్ సర్టిఫికెట్ చూపించాలని కోరారు. దీంతో శ్రీనివాస్ పోలీసులను తప్పించుకు